జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
ఆదివారం 3 ఆగస్టు 2025 పేజీలు : 10




## భక్తిశ్రద్ధలతో కంఠమహేశ్వరుడికి బోనాలు




8

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో పూర్తిగా

# అర్హులే ఉండాలి

- జిల్లా కలెక్టర్ ఆదేశాలు
- ఈనెల 10 నాటికి 50 శాతం పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలి
- లబ్ధిదారులు ఆర్థిక సమస్యలు ఉన్నవారికి మహిళా సంఘాల ద్వారా రుణం అందించేలా చర్యలు తీసుకోవాలి
- జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ

2



## స్వల్పంగా తగ్గుతున్న కృష్ణమ్మ

జిల్లా 2లో

18 రేడియల్ క్రస్ట్ గేట్ల ద్వారా నీటిని దిగువకు విడుదల
కృష్ణమ్మ పాలదార చూసి తిలకిస్తున్న పర్యాటకులు
పర్యాటకుల ట్రాఫిక్ అంతరాయం లేకుండా స్థానిక సీఐ ప్రత్యేక భద్రత ఏర్పాటు,



## ప్రజా జ్యోతి దినపత్రిక ఎఫెక్ట్

జిల్లా 8లో

యాదాద్రి జిల్లాలో 9 మంది పంచాయతీ కార్యదర్శులు సస్పెండ్
ఉత్తర్వులు జారీ చేసిన కలెక్టర్ హనుమంతరావు


ప్రజాజ్యోతి
26 Jun 2025 - Page 1

సమయపాలన పాటించని..
పంచాయతీ కార్యదర్శులు

హాజరు నమోదు ప్రక్రియ ప్రక్కదోవ పట్టిస్తున్న కార్యదర్శులు
సంతకాల కోసం వేచి చూస్తున్న ప్రజలు

ప్రజలకు సేవలు అందించాల్సిన పంచాయితీ కార్యదర్శి సకాలంలో విధులు నిర్వహించకపోవడం తో ప్రజల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పంచాయతీ కార్యదర్శి ఎప్పుడు విధులకు వస్తారో తెలియని పరిస్థితి గ్రామంలో నెలకొంది.ఇష్టం వచ్చిన సమయానికి గ్రామ పంచాయతీ రావడం, ఇష్టం వచ్చిన సమయానికి ఇంటికి వెళ్లడం. కనీసం 2 గంటలు ప్రజలకు అందుబాటులో ఉండకుండా నిబంధనలు సైతం పాటించకుండా ప్రతి నెల నెల వేళల్లో జీతాలు పొందుతూ,ఇష్టం వచ్చినట్లు వ్యవహరిస్తున్నారు

## మునుగోడు ప్రజల సాగునీటి

# కోరిక తీరేనా..!?

డిండి లిఫ్ట్, దాని పరిధిలో రిజర్వాయర్లు పూర్తయ్యేదెప్పుడు..!
చర్లగూడెం ప్రాజెక్టు పూర్తి అవుతుందా...!
రాచకొండ లిఫ్టులతోనే సంస్థాన్ నారాయణపురం చౌటుప్పల్ మండలాలకు సాగునీరు
రాచకొండ లిఫ్టుల కోసం ఆందోళనలకు సిద్ధమవుతున్న ప్రజలు

9లో



## పెళ్లిరోజున 100మంది ఆకలి తీర్చిన వేముల వీరేషం పుష్ప

నార్కట్ పల్లి, ఆగస్టు 02( ప్రజా జ్యోతి)

నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం పుష్ప పెళ్లిరోజు సందర్భంగా నిరుపేదలకు బాటసారులకు నిస్సహాయులకు 100 మందికి అన్నదానం నిర్వహించారు.. బోడ శంకర్ మాట్లాడుతూ.. నార్కట్పల్లిలో 338 రోజులుగా మనం స్వచ్ఛంద సంస్థ నిర్వహిస్తున్న ప్రతిరోజూ ఉచిత భోజనం కార్యక్రమం చాలా గొప్పది అని నమ్ముతున్నాను, అందుకే నా పెళ్ళీరోజున ఇంత మంది నిరుపేదల ఆకలి తీర్చినందుకు సంతోషిస్తున్నాను.



# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో పూర్తిగా అర్హులే ఉండాలి

**జిల్లా కలెక్టర్ ఆదేశాలు**

**ఈనెల 10 నాటికి 50 శాతం పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలి**

**లబ్ధిదారులు ఆర్థిక సమస్యలు ఉన్నవారికి మహిళా సంఘాల ద్వారా రుణం అందించేలా చర్యలు తీసుకోవాలి జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ**

**నాగార్జునసాగర్ ఆగస్టు 2 (ప్రజా జ్యోతి)**



తెలంగాణ ప్రభుత్వం పేదల సొంతింటి కలను నిజం చేసేందుకు ఇందిరమ్మ ఇండ్ల పథకం అమలు చేస్తున్న సంగతి తెలిసిందే. ఈ పథకం కింద ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షల ఆర్థిక సాయం



అందిస్తున్నారు. అయితే ఇందిరమ్మ ఇళ్లు మంజూరైన లబ్ధిదారులు ఆర్థిక సమస్యలతో ఇల్లు నిర్మాణం చెయ్యలేని వారికి డ్వాక్రా స్వయం సహాయక సంఘాల ద్వారా రుణాలు ఇచ్చి ఇల్లు కట్టుకోవడానికి సహకారం అందించేలా చర్యలు తీసుకోవాలని మండల అధికారులను ఆదేశించిన,జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి,శనివారం పెద్దవూర మండలంలో ఇందిరమ్మ ఇండ్ల పురోగతి తక్కువగా ఉన్న మండలాలలో ఈ నెల10 నాటికి 50% పురోగతి వచ్చేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా ఎంపిడివో కార్యాలయంలో నాగార్జున సాగర్ నియోజక వర్గ పరిధిలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల పై ఎంపిడివోలు,ఏ ఈ,ఏ పి ఎం,పంచాయతీ కార్యదర్శులతో సమీక్ష నిర్వహించారు,ఇందిరమ్మ ఇండ్ల జాబితాలో పూర్తిగా అర్హులే ఉండాలన్నారు. జిల్లా కలెక్టర్ కస్తూరిబా గాంధీ బాలిక విద్యాల యాన్ని సందర్శించి విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడారు.అంతేకాక పాఠశాల ఆవరణ, వంటగది,స్టోర్ రూమ్ ను, పరిసరాలను ,పరిశీలించారు.విద్యార్థులకు సరైన భోజనం విద్యను అందించాలని చెప్పారు. అనంతరం ప్రాథమిక వైద్య ఆరోగ కేంద్రాన్ని సందర్శించి ఓపి రిజిస్టర్,ఏఎన్ సి, మందుల రిజిస్టర్లను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్,గృహ నిర్మాణ శాఖ పిడి రాజకుమార్,ఎంపీడీవో లు,తహసిల్దార్ తదితరులు ఉన్నారు.

# అక్రమ మద్యం పట్టివేత

**భూదాన్ పోచంపల్లి, ఆగస్టు 02 (ప్రజాజ్యోతి)**

అక్రమంగా మద్యం అమ్ముతూ పట్టుబడిన ఘటన భూదాన్ పోచంపల్లి మండలంలో చోటుచేసుకుంది. ఎస్ఐ సైదిరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని దొతిగూడెం గ్రామ శివారులోని గణేశ కిరాణం షాప్ నందు బొర్రా సుధాకర్ రెడ్డి మరియు భూలక్ష్మి కిరాణం జనరల్ స్టోర్ నందు బొర్రా మహేందర్ రెడ్డిలు అక్రమంగా మద్యం అమ్ముతుండగా శనివారం రోజున సుమారుగా 56 లీటర్ ల మద్యాన్ని పట్టుకొని కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు.

# రోడ్ కాంట్రాక్టర్ ఆర్ఎంబి అధికారుల నిర్లక్ష్యం వల్ల తరచు ప్రమాదం

**కాంట్రాక్టర్ పైన కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్న మండలప్రజలు**

**మునుగోడు ఆగస్టు,02,(ప్రజా జ్యోతి )**



మండల కేంద్రంలో చండూరు రోడ్డుకు ఆర్ఎంబి కాంట్రాక్టర్ రోడ్డు నిర్మాణ కోసం ఇరువైపులా పెద్ద గోతులు తీయడంతో తరచు ప్రమాదాలు జరుగుతున్నవి సుమారు రెండు నెలలు కావస్తున్న ఇంతవరకు పనులు మొదలు చేయకపోగా రోడ్డు వెడల్పు భాగంగా తీసిన గుంతలను పూడ్చకుండా అదేవిధంగా రోడ్డు మరమ్మతు చేయకుండా చేయకుండా రెండు నెలల నుండి రోడ్డు నిర్మాణం ఆపివేయడం వల్ల అటుగా వస్తున్న ప్రయాణికులకు స్కూల్ కి వెళ్తున్న విద్యార్థులకు మరియు ప్రజలు ప్రమాదానికి గురవుతున్నారు ప్రధాన రహదారి అయినందున వాహనదారులు అదుపుతప్పి గోతుల పడి గాయాల పాలయ్యారు అదేవిధంగా ఉదయం చండూరు వైపు నుంచి స్కూలు విద్యార్థి మరియు బైకు పై వస్తుండగా మరో బైక్ తప్పించడానికి ప్రయత్నించగా విద్యార్థి మరియు బైక్ రెండు ఢీకొని తో యువకుడి గోతిలో పడి తీవ్ర గాయాలు అవ్వడం తో అక్కడ ఉన్న ప్రజలు చూసి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించడం జరిగింది ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న కాంట్రాక్టర్ నిర్లక్ష్యం, వహిస్తున్న అధికారుల పైన కట్టిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు మాజీ సర్పంచ్ మిర్యాల వెంకన్న పనులు తక్షణమే పూర్తి చేయాలని కాంట్రాక్టర్లను ఆర్ ఎం బి వాళ్లను పత్రిక పరంగా తెలియజేయడం జరిగింది

## అంగన్వాడి పాఠశాలలో తల్లిపాల వారోత్సవాలు

**మునుగోడు,ఆగస్టు,02,(ప్రజా జ్యోతి)**

మునుగోడుమండలం కేంద్రంలో అంగన్వాడి 2,సెంటర్లో తల్లిపాల వారోత్సవాలు కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఆరెళ్ళ సైదులు పాల్గొనడం జరిగింది శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి స్ఫూర్తితో పలు కార్యక్రమాలకు ముందుంటూ చిన్నారులకు పలకలు పెన్సిల్లు పంచడం జరిగింది తానుమాట్లాడుతూ బిడ్డ పుట్టిన వెంటనే ముర్రుపాలు పట్టించాలని వాటిలో వ్యాధి నిరోధక శక్తి ఎక్కువగా ఉంటుంది అని బిడ్డకు ఆరు నెలల వరకు తల్లిపాలు మాత్రమే పెట్టాలి బయట డబ్బా పాలు పెట్టకూడదు అని మాట్లాడారు.ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ విశేష, పద్మ,అంగన్వాడి పాల్గొన్నారు.



# నాగార్జునసాగర్ ప్రాజెక్టు స్వల్పంగా తగ్గుతున్న కృష్ణమ్మ

**18 రేడియల్ క్రస్ట్ గేట్ల ద్వారా నీటిని దిగువకు విడుదల**

**కృష్ణమ్మ పాలదార చూసి తిలకిస్తున్న పర్యాటకులు**

**పర్యాటకుల ట్రాఫిక్ అంతరాయం లేకుండా స్థానిక సీఐ ప్రత్యేక భద్రత ఏర్పాటు,**

**నాగార్జునసాగర్ ఆగస్టు 2 (ప్రజా జ్యోతి)**

నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు ఎగువ నుంచి వరద ప్రవాహం స్వల్పంగా తగ్గడంతో 8 గేట్లు మూసి వేసి18 గేట్లు ఐదు అడుగుల మేర తెలిసి నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు,శనివారం సాయంత్రం నాటికి ప్రాజెక్టుకు ఇన్ ఫ్లో,184110,క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతుంది,అదేవిధంగా ప్రాజెక్టు నుంచి దిగువకు ఔట్ ఫ్లో,184110క్యూసెక్కుల నీరు విడుదల అవుతుంది, ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం,590, అడుగులు,ప్రస్తుతం 585.30 అడుగులుగా ఉంది,ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి సామర్థ్యం 312.0450,టీఎంసీలు,ప్రస్తుతం నీటి సామర్థ్యం,298.3005,కలిగి ఉంది,ప్రాజెక్టు 18 రేడియల్ క్రస్ట్ గేట్లు ఐదు అడుగుల మేర ఎత్తి 136656,క్యూసెక్కుల నీరు విడుదలవుతుంది.

**నాగార్జునసాగర్ లో పర్యాటకుల సందడి**

నాగార్జునసాగర్ ప్రాజెక్టు గేట్ల ద్వారా నీరు దిగువకు విడుదల చేసి ఐదు రోజులు కావడంతో పర్యాటకుల సందడి నెలకొంది,సాగర్ అందాలు చూసేందుకు తెలుగు రాష్ట్రాల నుంచే కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి,భారీగా పర్యాటకులు ఇక్కడికి చేరుకున్నారు,ప్రాజెక్టు క్రస్ట్ గేట్ల ద్వారా కృష్ణమ్మ జల ధారను చూసి తిలకిస్తున్న



పర్యాటకులు,కృష్ణమ్మ జల ధారను మొబైల్ ఫోన్లో బంధిస్తూ వారి సంతోషాలను బంధుమిత్రులతో,పంచుకుంటున్నారు,రేపు ఆదివారం కావడంతో పర్యాటకుల రద్దీ మరింత పెరిగే అవకాశం ఉంది,జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ట్రాఫిక్ అంతరాయం కలపకుండా నాగార్జునసాగర్ సర్కిల్ సీఐ శ్రీను నాయక్,మరియు విజయపురి టౌన్ ఎస్ఐ ముత్తయ్య,రహదారులలో ట్రాఫిక్ నియంత్రణ నిర్మూలించేందుకు ప్రత్యేక భద్రతలు ఏర్పాటు చేశారు.పర్యాటకులు రహదారిపై వాహనాలు నిలపకూడదు, మరియు కృష్ణ నదిలో స్థానాలు నిషేధించడం జరిగిందని పర్యాటకులకు తెలియజేశారు.



# చిట్యాలవాసి దశరథకు పిహెచ్ డి ప్రధానం చేసిన ఉస్మానియా యూనివర్సిటీ

**చిట్యాల ఆగస్టు 02(ప్రజాజ్యోతి ప్రతినిధి):**

చిట్యాల వాసి ఉంగ్రాతి దశరథకు ఉస్మానియా యూనివర్సిటీ పిహెచ్ డి ప్రధానం చేసింది. నిజామాబాద్ జిల్లా లోని మోర్తాడ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో భౌతికశాస్త్ర అసిస్టెంట్ ప్రొఫెసర్ గా పని చేస్తున్న ఉంగ్రాతి దశరథకు ఎంతో పుతిష్టాత్మకమైన ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి ప్రొఫెసర్ జె. లక్ష్మన్ నాయక్ పర్యవేక్షణలో " ఇన్వెస్ట్ గేషన్ ఆన్ ఎర్త్ మెటల్ అయాన్స్ సబిస్టిట్యూషన్ ఎఫెక్ట్స్ ఆన్ ది స్ట్రక్చరల్, ఆర్టికల్, ఎలక్ట్రికల్, మాగ్నేటిక్ మరియు ఫోటోక్యాటంటిక్ ఆక్టివిటి ప్రాపర్టీస్ ఆఫ్ జింక్ – మెద్నీషియమ్ స్పినల్ ఫెరైట్స్" అనే అంతుపై చేసిన పరిశోదనకు గాను ఉస్మానియా విశ్వవిద్యాలయము పిహెచ్ డి పట్టాను ప్రధానం చేసింది. నల్గొండ జిల్లాలో చిట్యాల మున్సిపాలిటీ పరిధిలోని రెండో వార్డుకు చెందిన ఉంగ్రాతి యాదమ్మ, ఎల్లయ్య దంపతుల పెద్దకుమారుడైన ఉంగ్రాతి దశరథ ఎస్ఎస్ సి లో మండల ర్యాంక్ సాధించారు. డిగ్రీ మరియు పిజీ లలో ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి డిస్టింక్షన్ ఉత్తీర్ణులయ్యారు.



ఈ సందర్భంగా దశరథ మాట్లాడుతూ తల్లితండ్రుల ప్రోత్సాహం ఎనలేనిదన్నారు. కుటుంబ సభ్యులకు. మిత్రులకు, సహోద్యోగులకు, ప్రత్యేకంగా కళాశాల తను పనిచేస్తున్న కళాశాల ప్రిన్సిపల్ డా.టి. పెద్దన్న కి, అలాగే ప్రత్యక్షంగా, పరోక్షంగా సహకరించిన శ్రేయోభిలాషులందరికి కృతజ్ఞతలు తెలుపుతున్నానని అన్నారు. దశరథను కుటుంబ సభ్యులు, కళాశాల సిబ్బంది, మిత్రులు పలువురు అభినందనలు తెలిపారు.

# దళితుల భూమీ కబ్జా.. తహశీల్దార్‌కు గ్రామస్తుల ఫిర్యాదు



**మోతె ఆగస్టు 2( ప్రజా జ్యోతి ):**

సూర్యాపేట జిల్లామోతె మండలంలోని అప్పన్నగూడెం గ్రామంలో దళితులకు చెందిన భూములను అగ్ర కులానికి చెందిన ఓ వ్యక్తి అక్రమంగా స్వాధీనం చేసుకున్నారని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో విధులు నిర్వహించిన ఎమ్మార్వోకు ముడుపులు ఇచ్చి ఆ భూములను రిజిస్ట్రేషన్ చేసుకున్నట్టు ఆరోపించారు. ఈ మేరకు శుక్రవారం మండల తహశీల్దార్‌కు గ్రామస్థులు లిఖితపూర్వకంగా వినతిపత్రం అందజేశారు. ఈ ఘటనపై ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకుడు మారపాంగు రామానుజన్ మాదిగ మాట్లాడుతూ.... దళితులకు న్యాయంగా వచ్చిన భూములను అగ్ర కులస్తులు గుంజుకుంటున్న ప్రయత్నాలను ఎమ్మార్పీఎస్ సహించదని. దళితుల హక్కులను ఎప్పటికప్పుడు కాపాడతామని. భూముల కోసం పోరాటానికి సిద్ధం అని వెంటనే అక్రమ రిజిస్ట్రేషన్ రద్దు చేయాలని, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని అధికారులను డిమాండ్ చేశారు...

# పుట్టినరోజు సందర్భంగా అనాధ వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం



**మునగాల ఆగస్టు 02 (ప్రజా జ్యోతి):-**

మహా న్యూస్ ఎండి మారెళ్ళ వంశీకృష్ణ పుట్టినరోజు సందర్భంగా ముకుందాపురం గ్రామంలోని ఇందిరా అనాధ వృద్ధాశ్రమంలో కోదాడ నియోజకవర్గ మహా న్యూస్ రిపోర్టర్ తోటపల్లి నాగరాజు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ,వృద్ధులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న టిపిసిసి డెలికేట్ చింతకుంట లక్ష్మీనారాయణ మాట్లాడుతూ వంశీకృష్ణ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. మహా న్యూస్ కేవలం ,రాజకీయ వార్తలు కాకుండా, భక్తి టీవీ ఛానల్ లో ఆధ్యాత్మిక కార్యక్రమాలతో పాటు ,ఇలాంటి సామాజిక కార్యక్రమాలు చేయడం అభినందనీయం అని కొనియాడారు. సమాజ హితం, సనాత ధర్మంతో సామాజిక కార్యక్రమాలు చేస్తూ మిగిలిన వారికి ఆదర్శంగా నిలవడం ఎంతో సంతోషంగా ఉంది అని అన్నారు. ఇలాగే భవిష్యత్తులో ఇంకా ఉన్నత స్థాయికి ఎదిగి ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా నిలిచి ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ అభివృద్ధి ఇతరత్రా కార్యక్రమాలను ప్రజలకు చేరేవరకు, అందరి మన్ననలను పొంది రాజకీయ లకు, పార్టీలకు అతీతంగా పనిచేస్తూ నిష్పక్షపాతంగా వ్యవహరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్త వేమూరి సత్యనారాయణ, ఎలక్ట్రానిక్ మీడియా సభ్యులు చెరుకుపల్లి శ్రీకాంత్, చీమచంద్రశేఖర్, ఏపూరి సునీల్, బండ్ల దాస్ ,కొమ్ము వెంకటేష్, ఆశ్రమం నిర్వాహకులు నాగిరెడ్డి విజయమ్మ, కోఆర్డినేటర్ వాచీపల్లి జ్యోతి, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల బంగారు భవిష్యత్తుకై "దాస్ సేవా సమితి" స్మార్ట్ బోర్డ్, బెంచిల అందజేత

**భూదాన్ పోచంపల్లి, ఆగస్టు 02 (ప్రజాజ్యోతి)**

మండలంలోని జుబ్లాక్ పల్లి గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థుల బంగారు భవిష్యత్తుకై దాస్ సేవా సమితి హైదరాబాద్ ఆర్థిక సహకారంతో 7.40 లక్షలతో రెండు గ్రీన్ బోర్డ్స్, ఐఎఫ్పి స్మార్ట్ బోర్డ్, బెంచిలను పాఠశాలకు అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థులకు మరియు వారి విద్యా వికాసానికి ఇవి తోడ్పడుతాయని అభిప్రాయ పడ్డారు. అనంతరం విలువైన సామాగ్రిని విద్యార్థులకు అందజేసిన సమితి వారికి ప్రధానోపాధ్యాయులు యాదగిరి కృతజ్ఞత తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు యాదగిరి, ఉపాధ్యాయులు కలీముద్దీన్, వెంకట్ రెడ్డి, విజయలక్ష్మి, వేలాంగిని మేరి, నర్సిరెడ్డి, మంజుల, జ్యోతి, నర్సింహం ఏఏపిసి చైర్మెన్ నర్సమ్మ గ్రామస్తులు విద్యార్థులు పాల్గొన్నారు.




# తప్పుల తడకగా వర్క్ అడ్జస్ట్మెంట్ ఆర్డర్ పై డిప్యూటేషన్

**నాంపల్లి,ఆగస్టు, 02 (ప్రజా జ్యోతి)**



మండలంలో విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేస్తూ ఆటలాడుకుంటున్న విద్యాశాఖ అధికారులపై చర్యలు తీసుకోవాలని టీఎస్. యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి గేర నరసింహ అన్నారు. శనివారం నాంపల్లి లో ఆయన మాట్లాడుతూ మండలంలోని నరసింహాగూడెంలో విధులు నిర్వహిస్తున్న ప్రధానోపాధ్యాయురాలు ను మునుగోడు మండలం పులిపలుపులకు డిప్యూటేషన్ పై పంపించడం, జీవో నెంబర్ 25 ప్రకారం విరుద్ధమన్నారు. అక్కడ సరిపడా ఉపాధ్యాయులు ఉన్నప్పటికీ, డిప్యూటేషన్ పై పంపించడం ఏమిటని ప్రశ్నించారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అప్రూవల్ తో ఇచ్చిన అడ్జస్ట్మెంట్ లో ఉపాధ్యాయని ప్రాథమికోన్నత పాఠశాలలకు ఇచ్చారని,ఆమె సేవలు ఉపయోగించుకోవాలన్నారు. మౌళిక ఆదేశాలపై పంపిన అక్రమ డిప్యూటేషన్లను వెంటనే రద్దు చేసి, తిరిగి నర్సింహులగూడెం పాఠశాలకు ప్రధానోపాధ్యాయురాలను వంద శాతం పంపించి, పేద విద్యార్థులకు న్యాయం చేయాలని తెలిపారు. లేనియెడల జిల్లా విద్యాశాఖ కార్యాలయం ముందు ధర్నా నిర్వహిస్తామని తెలిపారు. స్థానికులు ఇట్టి విషయంపై స్పందించి సహకరించాలని కోరారు.

# ఎమ్మెల్యే కు గోడును వినిపిస్తున్న కవలలు......

**మోతె ఆగస్టు 2 ( ప్రజా జ్యోతి ):**

పరిధిలోని అప్పన్నగూడెం రావిపహాడ్ రెవెన్యూ పరిధిలో ఉన్న 2. 12 గుంటలు భూమి ఏనుగు సింధు,బిందు తమ మేనత్త ఐన పులగం నీరజ మధ్య గత కొన్ని రోజులుగా గొడవలు జరుగుతున్నాయి . దీని గురుంచి స్థానిక ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి నీ మోతె మండలంలో కలిసి భూమి విషయంలో మమ్ముల పులగం నీరజ బయట నుండి మహిళా రౌడీలను తీసుకొని వచ్చి కొట్టించడం జరిగింది . చంపదానికి ప్రయత్నించగా మా ఊరి ప్రజలు వచ్చి నన్ను కాపాడినారు. వారు వచ్చి కాపాడినందుకు వాళ్ళను కూడా కులం పేరు తో దూషించింది . ఇదంతా జరిగినాక మోతే పోలీస్ స్టేషన్ కి వెళ్లి మేము మా ఊరి ప్రజలు వెళ్లి పిటిషన్ ఇచ్చినాము . అక్కడ ఎస్ ఐ కేసు చేయకపోగా మమ్ముల మహిళలని చూడకపోగా ఇష్టం వచ్చినట్టు తిట్టడం జరిగింది. ఇప్పటికీ ఇరువై రోజులు అవుతున్న పులగం నీరజ మీద కేసు చేయలేదు హాని చెప్పడం జరిగింది. ఇదంతా విన్న వెంటనే అక్కడ ఏ ఉన్న పోలీస్ ఆఫీసర్ కి ఒక అమ్మాయి మీద అంత మందిని బయట నుండి తీసుకొని వచ్చి కొట్టిస్తే మీరు కేసు చేయకుండా ఎలా ఉంటారు ఇది కరెక్ట్ కాదు అని సీరియెస్ గా ఈ కేసు ని చూడండి అని చెప్పడం జరిగింది. మన ప్రభుత్వంలో మహిళలకు ఎక్కడ అన్యాయం జరిగినా ఉరుకునేది లేదు అని ఎచ్చరించడం జరిగింది. ఏనుగు సింధు బిందు కి మీకు న్యాయం చేస్తా అని బరుసా కల్పించినారు. ఎమ్మెల్యే కి సింధు బిందు అక్కడ ఉన్న ప్రజలందరూ సంతోషం వ్యక్తపరుస్తూ ధన్యవాదములు తెల్పినారు .



# పింఛన్ కోసం వృద్ధుల టెన్షన్

### పోస్ట్ ఆఫీస్ ఎదుట పెన్షన్ దారుల వేదన

### ఐరిష్ సాంకేతిక లోపాలతో వృద్ధులు, వికలాంగులు నానా అవస్థలు: బందెల సుభాష్

**ఆలేరు, ఆగస్టు 2 (ప్రజా జ్యోతి):**



ప్రతినెల ప్రభుత్వం అందించే పింఛన్ కోసం వృద్ధులు, వికలాంగులు టెన్షన్ పడుతున్న అధికారులు సమస్యను పరిష్కరించడంలో నిర్లక్ష్యం చెబుతున్నారని బిజెపి సీనియర్ నాయకుడు బందెల సుభాష్ ఆవేదన వ్యక్తం చేశారు. ఆలేరు పట్టణానికి చెందిన వృద్ధులు, వికలాంగులు, వితంతువులు, పెన్షన్ లబ్ధిదారులు ప్రతినెలా పోస్ట్ ఆఫీస్ ఎదుట నానా అవస్థలు పడుతున్నారు. వేలి ముద్రాలకు బదులు కంటి చూపు ఆధారంగా (ఐరిష్ పద్ధతిలో) పెన్షన్లు పంపిణీ చేస్తున్న సంబంధిత అధికారులు సాంకేతిక లోపాల కారణంగా అనేకమందికి పెన్షన్ ఇవ్వలేకపోతున్నారు. శుక్రవారం బీజేపీ సీనియర్ నాయకుడు బందెల సుభాష్ పోస్ట్ ఆఫీస్‌ను సందర్శించి లబ్ధిదారుల సమస్యలు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉదయం నుంచే ఆకలితో, దప్పితో గంటల తరబడి ఎదురు చూస్తున్న వృద్ధులు, వికలాంగులు కనిపించడం బాధాకరం అన్నారు. గతంలో ప్రభుత్వ ఉద్యోగి వేలు ముద్ర ద్వారా పెన్షన్ ఇచ్చేవారని, ఐరిష్ విధానంతో పెన్షన్ దారులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

### ఒకే కేంద్రంలో పంపిణీ: కిక్కిరిసిన పరిస్థితి

ఆలేరు మున్సిపాలిటీ స్థాయి పట్టణం అయినా, ఓ ఒక్క పోస్ట్ ఆఫీస్ కార్యాలయం వద్దనే పెన్షన్లు పంపిణీ చేయడంతో పెద్ద ఎత్తున పెన్షన్ దారులు ఒకేచోట గుమికూడుతున్నారన్నారు. ఆలేరు అండర్‌పాస్ నిర్మాణంతో పట్టణం రెండు భాగాలుగా విడిపోయిన క్రమంలో, వృద్ధులు, వికలాంగులకు పోస్ట్ ఆఫీస్‌కు రావడం ఇబ్బందిగా మారిందని, ప్రతిరోజు ఉదయం రావడం, సాయంత్రం పోవడం జరుగుతుందని అన్నారు.

### పాత విధానం మళ్లీ అమలు చేయాలి

గతంలో కొలనుపాక రోడ్డులో గల ఆర్ అండ్ బి భవనం, మున్సిపల్ కార్యాలయంలలో పెన్షన్ పంపిణీ చేసేవారని, ఇప్పుడు పాత విధానాన్ని కొనసాగించాలని బందెల సుభాష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పింఛను ఇచ్చే పరిసరాలలో సరైన సిబ్బంది ఏర్పాటు చేయడంతో పాటు, నీడ ఇచ్చే షెడ్, మంచినీరు, కూర్చునే ఏర్పాటు వంటి మౌలిక సదుపాయాలపై వెంటనే చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ శాఖలను, ప్రజాప్రతినిధులను కోరారు.

# రోడ్డు ఆక్రమించి అక్రమ కట్టడాలను కూల్చి వేసి అతడిపై చర్యలు తీసుకోవాలి

**భువనగిరి,ఆగస్ట్ 2(ప్రజా జ్యోతి)**



భువనగిరి పట్టణం లోని ఎల్ బి,నగర్ వద్ద బై పాస్ రోడ్డులో గల,పోచమ్మ గుడి వద్ద,రాసాల,మల్లేష్ యాదవ్,రోడ్డు ను కబ్జా,చేసి అక్రమ ఇంటి నిర్మాణం చేపట్టా రని మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం అం దజేసిన,బాధితులు జాలి గం విగ్నేష్,ఈ సంద ర్భం గా ఆయన మాట్లా డుతూ రోడ్డును అక్రమంగా కబ్జా చేసి దర్జాగా ఇంటి నిర్మాణం,చేపడుతున్నారని,ఎందుకు ఇలా చేస్తున్నారని అందరికి ఇబ్బందిగా మారుతుందని, వాహనాలు కూడా లోపలికి రావు అని కొంచం,రోడ్డు విడిచి పెట్టి కట్టుకోండి అని,అతడికి తెలుపగ మా మాట,వినకుండా,పైగా బెదిరింపులకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం,చేశారు.వెంటనే మున్సిపల్ కమిషనర్,అధికారులు స్పందించి ఇట్టి అక్రమ నిర్మాణం కూల్చి వేయాలని డిమాండ్ చేసారు. లేని ఎడల జిల్లా కలెక్టర్ ను కలుస్తామని,అన్నారు.

# బ్రతకమని భూమి కౌలికిస్తే...నాదని ఆక్రమించే.....

### భూమి కోసం ముగ్గురు కూతుర్లతో కలిసి వృద్ధురాలి పోరాటం.....

**మోతె ఆగస్టు 2 ( ప్రజా జ్యోతి ):**

బ్రతకమని భూమి కౌలుకిస్తే ఈ భూమి నాదేనని ఆక్రమించిన సంఘటన మోతె మండలం లోని ఉర్లుగొండ గ్రామ రెవెన్యూ పరిధిలోని పులివారి చెరువు అలుగు సమీపంలో సర్వే నెంబరు 546/ 1/1/3 గల ఏకరం భూమి ని కిన్నెర రాములు తండ్రి వీరయ్య. గత 40 సంవత్సరాలుగా భూమిపైన హక్కుదారుడిగా ఉంటూ కొంతకాలం తమ భూమి సాగు చేశారు. రాములు మరణించిన అనంతరం వారసులు లేకపోవడంతో అతనికి ముగ్గురు కూతుర్లు కొడుకులు లేకపోవడంతో భార్య తన కూతుర్లతో మాట్లాడి భూమి సాగు లేకుండా నిరుపయోగంగా ఉందని వారి సొంత గ్రామమైన ఉర్లుగొండలోని లంజపల్లి లక్ష్మయ్యకు కౌలుకి ఇవ్వగా మూడు సంవత్సరం రాలు కవులు చేసుకొని భూమిని పూలు చెల్లించి తదనంతరం కౌలు చెల్లించకపోగా ఇదేమిటని ప్రశ్నిస్తే నీకు భూమి ఎక్కడిదని దౌర్జన్యం చేసి ఆక్రమించుకొనగా వృద్ధురాలు గ్రామంలోని పెద్ద మనుషుల సమక్షంలో పిలవగా 26 గుంటల భూమి కిన్నెర రాములు భార్య అయినా రాములమ్మకు తన కూతుర్లకు భూమినీ పెద్దమనుషుల సమక్షంలో ఒప్పుకొని ఒప్పందం ప్రకారం. 26 గుంటలు రాసి ఇచ్చారు. ఆ 26 గుంటల భూమిలో రాములమ్మ రాములమ్మ కూతుర్లు పెసర పంట వేసుకోనగా పూతకు వచ్చిన పెసర పంటను దున్ని మరల భూమిని ఆక్రమించుకొని దౌర్జన్యం చేస్తున్నాడని కిన్నెర రాములమ్మ తనకు న్యాయం చేయాలంటూ పెద్దమనుషులను అధికారులను పత్రికా ముఖంగా వేడుకుంటున్నారు.



# ఎన్నికల విధానంపై విద్యార్థులకు అవగాహన

**హాలియా,ఆగస్టు2(ప్రజా జ్యోతి) :**

హాలియా పట్టణంలోని టైం స్కూల్ విద్యార్థులకు స్కూల్ కౌన్సిల్ ఎన్నికలు నిర్వహించారు.ఎన్నికల్లో కెప్టెన్ వైస్ కెప్టెన్ లను ఎన్నుకునేందుకు ప్రజాస్వామ్యంలో ఎన్నికలపై అవగాహన కల్పించడంలో భాగంగా డైరెక్టర్ మందా నరేందర్ రెడ్డి ప్రిన్సిపాల్ వర్ష ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు ఎన్నికలు శనివారం నిర్వహించారు.ఎన్నికలను సాధారణ ఎన్నికల మాదిరిగా బ్యాలెట్లు బ్యాలెట్ బాక్స్ సిద్ధం చేసి నిర్వహించారు.విద్యార్థినీ విద్యార్థులకు ఓటు ఎలా వేయాలో నచ్చిన అభ్యర్థిని ఏ విధంగా ఎన్నుకోవాలో వివరించారు. ఎన్నికల భద్రత పోలింగ్ ఏజెంట్లుగా విద్యార్థులు వ్యవహరించగా ప్రధాన ఎన్నికల కమిషనర్ ఎన్నికల ప్రిసైడింగ్ ఆఫీసర్ బూత్ ఏజెంట్లు ఎన్నికల సిబ్బంది గా ఉపాధ్యాయులు నిర్వహించారు. కార్యక్రమంలో పి.రమేష్ రెడ్డి, వర్కాల శ్రీధర్ రెడ్డి,ఊర విజయ్ కుమార్,ఎల్. సైదులు,జి.శ్రీ వాణి, టీ.కార్తీక్,జి.భార్గవి,ఎస్.కె అస్మా తదితరులు పాల్గొన్నారు.



# స్థానిక ఎన్నికలలో బిజెపి సత్తా చాటాలి

### - జాతీయ దళిత మోర్చా కార్యవర్గ సభ్యులు వేముల అశోక్

**భూదాన్ పోచంపల్లి, ఆగస్టు 02 (ప్రజాజ్యోతి)**

రాబోవు స్థానిక ఎన్నికలలో బిజెపి సత్తా చాటాలని జాతీయ దళిత మోర్చా కార్యవర్గ సభ్యులు వేముల అశోక్ అన్నారు. భూదాన్ పోచంపల్లి పట్టణ కేంద్రంలో స్థానిక ఎన్నికలపై భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు మేకల రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో



సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా జాతీయ దళిత మోర్చా కార్యవర్గ సభ్యులు వేముల అశోక్ పాల్గొని మాట్లాడుతూ జరగబోయే స్థానిక ఎన్నికలలో బిజెపి అభ్యర్థులను పోటీలో నిలబడి విజయం సాధించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి యెన్నం శివ అసెంబ్లీ కన్వీనర్ చిక్క కృష్ణ జిల్లా కౌన్సిలర్ నెంబర్ పల్లెకాడి బసవయ్య గౌడ్ కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు మేకల చొక్కా రెడ్డి, గంజి బసవలింగం, చెరుకు వెంకటేష్, గుండ్ల రాజు యాదవ్ ఉపాధ్యక్షులు సూర్వి శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి పాఠశాలలో తల్లిపాల వారోత్సవాలు

**ఆత్మకూరు ఎం ఆగస్టు 2 (ప్రజా జ్యోతి)**

ఆత్మకూర్ మండలం సిద్దాపురం గ్రామంలో అంగన్వాడి సెంటర్లో తల్లిపాల వారోత్సవాలు కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ వాణిశ్రీ మాట్లాడుతూ బిడ్డ పుట్టిన వెంటనే ముర్రుపాలు పట్టించాలని వాటిలో వ్యాధి నిరోధక శక్తి ఎక్కువగా ఉంటుంది అని బిడ్డకు ఆరు నెలల వరకు తల్లిపాలు మాత్రమే పెట్టాలి బయట డబ్బా పాలు పెట్టకూడదు అని ఆమె మాట్లాడారు.ఈ కార్యక్రమంలో మేఘాలత సోనీ మానస స్వాతి కవిత తదితరులు పాల్గొన్నారు



# బిడ్డ నూరేళ్ళ జీవితానికి... తల్లి ముర్రు పాలు రక్ష

## ముమ్మరంగా సాగుతున్న తల్లి పాలవారోత్సవాలు

**మిర్యాలగూడ,ఆగస్టు02,(ప్రజాజ్యోతి):**

బిడ్డ నూరేళ్ల జీవితానికి తల్లి ముర్రుపాలు రక్షగా ఉంటాయని అంగన్వాడి సూపర్వైజర్ వి. హేమాదేవి అన్నారు.శనివారంమిర్యాలగూడ ఐసిడిఎస్ అర్బన్ ప్రాజెక్ట్ ఆఫీసర్ ఆర్.మమత ఆధ్వర్యంలో బండమీదిగూడెం సెక్టార్ కాల్వపల్లి అంగన్వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్స వాలలో భాగంగా తల్లిపాల ప్రాముఖ్యతను గురించి గర్భిణులకు బాలింతలకు అవగాహన కల్పించారు. బిడ్డకు మొదటి గంటలో ఇచ్చే ముర్రు పాలు బిడ్డకు మొదటి వ్యాధి నిరోధక టీకా అని, పసుపు పచ్చని రంగులో వచ్చే ముర్రుపాల ను తప్పకుండా బిడ్డకు పట్టాలన్నారు. తల్లి పాలు పడుతూనే తల్లి తన ఆరోగ్యం గురించి తీసుకో వాల్సినపౌష్టికాహారం, క్యాల్షియం, ఐరన్ సప్లిమెంట్ గురించి సూపర్వైజర్ వివరించారు. 8వ నెల నిండిన గర్భిణీల గృహ సందర్శనలు చేసి ప్రసవించిన గంటలోపు పుట్టిన బిడ్డకు తల్లికి వచ్చే ముర్రుపాలు తప్పకుండా పట్టించాలన్నారు. 6 నెలలు నిండేదాకా కేవలం తల్లిపాలు మాత్రమే ఇవ్వాలన్నారు. 6 నెలలు నుంచి అనుబంధ పోషకాహారం ఇస్తూ పిల్లలకి రెండు సంవత్సరాలు నిండే దాకా తల్లి పాలు ఇవ్వాల న్నారు.ఈ విషయాన్ని అంగ న్వాడి సిబ్బంది ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు ఎస్కె.అహ్మది బేగం, ఐ.సైదమ్మ,అంగన్వాడి హెల్పర్ జముకు, ఆరోగ్యశాఖ హెల్త్ సూపర్వైజర్ ఫసియుద్దిన్, ఆశాకార్యకర్త బి.






సైదమ్మ, గర్భిణీలు, బాలింతలు ప్రీ స్కూల్ పిల్లల తల్లులు లబ్ధిదారులు పాల్గొన్నారు.

ఈదులగూడెం రెండో సెంటర్లో తల్లిపాల వారోత్సవాల్లో భాగంగాఇంటింటినిసందర్శించారు. జీరో నుచి 6సంవత్స రాల పిల్లలు,మూడు నుండి ఐదు సంవత్సరాల పిల్లల ఇండ్లను సందర్శించారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ బొందు పార్వతి, హెల్పర్ జి.లక్ష్మి, తల్లులు రాధ పావని, శ్రీలత, లావణ్య పాల్గొన్నారు.

# వంద రోజుల ప్రణాళికలో భాగంగా ఆలేరు పట్టణంలో పారిశుద్ధ్య చర్యలు

## సిబ్బందితో పని చేపిస్తున్న మున్సిపల్ కమిషనర్

**ఆలేరు, ఆగస్టు 2 (ప్రజా జ్యోతి):**

మున్సిపల్ కమిషనర్, డైరెక్టర్ ఆదేశాలతో, కలెక్టర్ సూచన మేరకు వంద రోజుల ప్రణాళికలో భాగంగా శనివారం ఆలేరు పట్టణంలోని 4, 5, 6 వార్డులలో పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టారు. శివాలయం గుడి, ద్వారకనగర్, చింతలబస్తి, రామసముద్రం రోడ్, కాటమయ్యనగర్, బహదూర్ పేట ప్రాంతాల్లో మురుగు కాలవ వెంబడి బ్లీచింగ్ పౌడర్, చెత్త చెదారం తొలగించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనుల పురోగతిని మున్సిపల్ కమిషనర్ బి. శ్రీనివాస్ పరిశీలించారు. ప్రజల్లో సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించడంతో పాటు, ప్రతి ఇంటి గృహిణికి చెత్తను ఎలా వేరుగా ఇవ్వాలనే విషయంపై సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ బి. జగన్ మోహన్, వార్డ్ ఆఫీసర్లు, పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.




# స్నేహం అంటే ఇదేరా

## ఫ్రెండ్ షిప్ డే స్పెషల్ కథనము

**-మతాలువేరైనా మనసులు ఒకటే**

**-కల ఒక్కటే - ప్రయాణం ఇద్దరిదీ**

**-ఎన్నో ఒడిదుడుకులు మరెన్నో ఆటుపోట్లు**

**-కత్తెర పట్టారు కలను సహకారం చేశారు - నేడు ఎంతో మందికి ఆదర్శం అయ్యారు**

**-స్నేహానికి బానిసలు బాలు పాషా**

**హుజూర్ నగర్ ఆగస్ట్ 02 (ప్రజా జ్యోతి)**

నేటి ప్రపంచంలో తల్లిదండ్రుల ప్రేమ అన్నదమ్ముల బంధం తో పాటుగా స్నేహమనే ఒక మధుర జ్ఞాపకం ప్రతి ఒక్కరి మజిలీ గా ఉంటుంది.స్నేహం ఇద్దరు వ్యక్తుల మధ్య సత్సంబంధాలను పెంచుతూ వారి ఇరువురి మధ్య బంధాలను బలపరుస్తూ ఉంటుంది.

### అలాంటి స్నేహమే బాలు పాషా

వీరిద్దరి కులాలు వేరైనా కల మాత్రం ఒకటే
పేదరికాన్ని తరిమేసి పదిమందికి సేవ చేయాలనే వారి కల నేడు సహకారం చేసుకునేందుకు కృషి చేస్తున్నారు. ఒకే ఊరు,ఒకే కల జీవితం లో ఎదగాలనే ఆశయం తో మొదలైంది వారి ప్రయాణం, టైలరింగ్ నేర్చుకుంటున్న రోజులలో. ఒకే కటింగ్, ఒకే మెషీన్ ముందు కూర్చొని... కలలతో కూడిన మెట్లు ఎక్కడం మొదలుపెట్టారూ
టైలరింగ్ నేర్చుకుని ఒకే షాప్లో పని చేశారు. అలా సాగుతున్న వారి ప్రయాణంలో హఠాత్తుగా ప్రపంచాన్ని వణికిస్తున్న మహమ్మారి



కరోనా కొందరు జీవితాలను నాశనం చేస్తే వీరి జీవితాలను మాత్రం ఒక మలుపు తిప్పింది. వారి టాలెంట్ వారిని ఇంట్లో కూర్చునే సంపాదించే విధంగా మలుచుకున్నారు. పాషా టైలర్స్ పేరుతో ఓ యూట్యూబ్ ఛానల్ ను ప్రారంభించారు. మొదటి నెలలోనే లక్షల ఫాలోవర్స్ అయ్యారు. అదే వారి కలల్ని నిజం చేసిన రోజు.. ఇప్పటి వరకు ఆ ఛానల్కు 8.5 లక్షల సబ్స్క్రైబర్స్ ఉన్నారు. అనేక మందికి జీవనపాఠాలు ఇచ్చే ప్లాట్ఫామ్ ఛానల్ అయింది. టైలరింగ్ నేర్చుకోవాలని కోరిక ఉన్న ప్రతి వారికి వీరి వీడియోలు ఎన్నో పాఠాలు అయ్యాయి. ప్రతి గృహిణి తన బట్టలను తానే కొట్టుకునే విధంగా వీరు పేపర్ పెట్రన్స్ రూపంలో ఇవ్వడంతో ఎంతో సులభతరంగా మహిళలు కుట్టు మిషన్ నేర్చుకుని జీవన వృద్ధిని సాగిస్తున్నారు. వీటితో పాటుగా పాషా బాలు మిత్రులు ప్రతి జిల్లాలో టైలరింగ్ కోచింగ్ సెంటర్ ను ప్రారంభిస్తున్నారు. అలా రోజు రోజుకి ఒక్కొక్క మెట్టు ఎక్కుతూ వారు స్నేహంగా ఉంటూ వారి కళలను సహకారం చేసే దిశగా అడుగులు వేస్తూ ఎంతో మందికి జీవనోపాధి కల్పిస్తున్నారు. వీరి ప్రయాణంలో ఎన్నో సోషల్ మీడియా అవార్డ్స్, సోషల్ వుడ్, సోషల్ మార్క్స్ వంటి గౌరవాలు పొందారు. ఇలాంటి ఎన్నో అవార్డులు పొందుతూ వారి స్నేహాన్ని ఎప్పుడు కూడా విడనాడకుండా నలుగురికి ఆదర్శంగా నిలుస్తున్నారు.

### -బాలు పాషా స్నేహం వారి మాటలో

మేమిద్దరం వేర్వేరు మతాలకు
చెందినవాళ్లం ఒకరు హిందూ, మరొకరు ముస్లిం. కానీ మాతో ఉండేది ఒకే భావన%-%సత్యం, స్నేహం, సహకారం. ఎప్పుడూ అబద్ధం చెప్పలేదు. ఒకరికి ఒకరం సహాయం చేశాం. అందుకే మా బంధం బలంగా ఉంది. ప్రాణం ఉన్నంతవరకు మా స్నేహం ఇలానే ఉంటుంది. ఈ ఫ్రెండ్షిప్ డే సందర్భంగా ఒక్క మాట స్నేహం స్వార్థం లేకుండా చేసింప్పుడే ఆ స్నేహానికి విలువ, గౌరవం ఉంటుంది. స్నేహం అంటే ఒకరి మీద మరొకరికి నమ్మకం.

# పేద ప్రజల పక్షాన కమ్యూనిస్టు

## సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి



**ఆత్మకూర్ ఎం ఆగస్టు 2(ప్రజా జ్యోతి)**

పేద ప్రజల పక్షాన కమ్యూనిస్టు పార్టీ ఉండి వారి సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేస్తుందని సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి అన్నారు. శనివారం ఆత్మకూర్ మండల కేంద్రంలో సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో నూతనంగా ఎంపికైన జిల్లా కార్యదర్శికి, జిల్లా కార్యవర్గ సభ్యులకు సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పాల్గొని మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్న బునాదిగాని కాలువ పనులను వెంటనే పూర్తిచేసి రైతులకు సాగునీరు అందించాలని కోరారు. మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేయాలన్నారు. గ్రామ గ్రామాన పార్టీని బలోపేతం చేసి వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఐ పార్టీ ఉనికి చాటుకోవాలని అన్నారు. కార్యక్రమానికి ముందు సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డికి, జిల్లా సహాయ కార్యదర్శులు బోలగాని సత్యనారాయణ, చెడె చంద్రయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు ఉప్పుల ముత్యాలు, కుసుమని హరిచంద్ర, ఎండి ఇమ్రాను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో చేనేత సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాసి కంటి లక్ష్మీనరసయ్య, సిపిఐ పార్టీ మండల కార్యదర్శి మారుపాక వెంకటేశం, సహకార దర్శి ఎండి నయుం, మండల నాయకులు యాస బుచ్చిరెడ్డి, జల్ది రాములు, సుల్తాన్ పురుషోత్తం, జక్క దయాకర్ రెడ్డి, సోలిపురం లింగారెడ్డి, కసరబోయిన సత్తయ్య, గుర్రం రాజమణి బొబ్బల లాల్ రెడ్డి, కల్వల నరసయ్య, పంజాల వెంకటేశం, మజ్జిగ నరసయ్య, సోమనబోయి నరసింహ, మారుపాక అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# మలిదశ ఉద్యమకారులకు న్యాయం చేయాలి

### ఉద్యమకారుల డిమాండ్ పరిష్కారం కోసం

### ఆగస్టు 5న ఆలేరు ఫంక్షన్ హాల్‌లో జనరల్ బాడీ మీటింగ్

### ప్రభుత్వ అతిథి గృహంలో సమావేశమైన ఉద్యమకారులు



**ఆలేరు, ఆగస్టు 2 (ప్రజా జ్యోతి):**

తెలంగాణ మలిదశ ఉద్యమ కారులకు ఇచ్చిన వాగ్దానం మేరకు 250 గజాల ఇంటి స్థలం హామీని వెంటనే అమలు చేయాలని కోరుతూ మలిదశ ఉద్యమకారులు ఆగస్టు 5న ఆలేరు కమలమ్మ, జనార్ధన్ ఫంక్షన్ హాల్‌లో జనరల్ బాడీ మీటింగ్ నిర్వహిస్తున్నట్లు ఉద్యమకారులు తెలిపారు. శనివారం ఆలేరు పట్టణంలోని ప్రభుత్వ అతిథి గృహంలో వెంకటేష్ అధ్యక్షతన సమావేశమైన ఉద్యమకారులు ఆర్. జనార్ధన్, చెక్క వెంకటేష్, పసుపునూరి వీరేశం, పిక్క శ్రీనివాస్, ఆడేపు బాలస్వామిలు మాట్లాడుతూ ఉద్యమానికి జీవితాన్ని అంకితం చేసిన మలిదశ పోరాట వేత్తలు ఇప్పటికీ నిరాశ్రయులే. వారిని విస్మరించడం అన్యాయమని, హామీలు ఇచ్చిన ప్రభుత్వం వాటిని అమలు చేయాల్సిన బాధ్యత వుంది అన్నారు. ఈ కార్యక్రమంలో ఆకవరపు మోహనరావు, ఇక్కిరి శ్రీనివాస్, ఎలగందుల సురేష్, కందగట్ల నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీ హక్కుల పరిరక్షణ కై బీజేపీ ఓబీసీ మోర్చా మహాధర్నా

### ఇందిరా పార్క్‌లో ధర్నాలో పాల్గొన్న ఆలేరు బీజేపీ శ్రేణులు

**ఆలేరు, ఆగస్టు 2(ప్రజా జ్యోతి):**



భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో శుక్రవారం హైదరాబాద్ ఇందిరా పార్క్ వద్ద బీసీల హక్కుల కోసం ఘనంగా మహాధర్నా నిర్వహించారు. కామారెడ్డి బీసీ డిక్లరేషన్‌ను అమలు చేయకపోవడం, బీసీలకు 42% రిజర్వేషన్లను నిర్లక్ష్యం చేయడంపై కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఈ ధర్నా చేపట్టినట్టు బీజేపీ నేతలు తెలిపారు. బీసీలకు న్యాయం జరిగేంత వరకు పోరాటం కొనసాగుతుందని వారు స్పష్టం చేశారు. బీసీ సమాజాన్ని మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పే వరకు ఇలాంటి ఆందోళనలు కొనసాగుతాయని బీజేపీ నేతలు హెచ్చరించారు. ఈ మహాధర్నాలో యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం, పట్టణానికి చెందిన పలువురు బీజేపీ నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా బీజేపీ ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి కామిటికారి కృష్ణ, జిల్లా కౌన్సిలర్ నెం. వడ్డేమాన్ నరేందర్, ఆలేరు మండల, పట్టణ ప్రధాన కార్యదర్శులు ఎలగల వెంకటేష్, శ్వేతత్వం అమరేందర్, మండల కార్యదర్శి బైరి మహేందర్ గౌడ్ విశేషంగా పాల్గొన్నారు.

# శారాజీపేట గ్రామంలో అడిషనల్ కలెక్టర్ భాస్కర్ రావు ఆకస్మిక పర్యటన

### స్కూల్ పిల్లలతో మాట్లాడుతున్న భాస్కరరావు

### ఆస్పత్రిలో రోగులతో మాట్లాడుతున్న అడిషనల్ కలెక్టర్

**ఆలేరు, ఆగస్టు 2(ప్రజా జ్యోతి):**

ఆలేరు మండలం శారాజిపేట గ్రామంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ (లోకల్ బాడీ) భాస్కర్ రావు శనివారం ఆకస్మికంగా పర్యటించారు. గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ప్రాథమిక పాఠశాల లను పరిశీలించి, అందుబాటులో ఉన్న సదుపాయాలు, సిబ్బంది హాజరు, పరిశుభ్రత వంటి అంశాలపై సమీక్ష నిర్వహించారు. ప్రజలకు మెరుగైన వైద్యం, విద్య అందించేందుకు అధికారులను చర్యలు తీసుకోవాలని సూచించారు. గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్లను పరిశీలించారు. లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణాన్ని వేగంగా పూర్తి చేసుకోవాలని, ప్రభుత్వ సబ్సిడీలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు. సంబంధిత అధికారులచే



పర్యవేక్షణకు ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. ఈ పర్యటనలో ఆయన వెంట ఎంపీడీవో శ్రీ సత్యాంజనేయ ప్రసాద్, ఎంపీఓ శ్రీమతి అనురాధ, పంచాయతీ కార్యదర్శి స్వప్న పాల్గొన్నారు.

# జర్నలిస్టు కర్నే రవికుమార్ 30వ వర్ధంతి

### నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్సీ కర్నే ప్రభాకర్

### పాల్గొన్న కుటుంబ సభ్యులు బిఆర్ఎస్ శ్రేణులు

**సంస్థాన్ నారాయణపురం,**

ఆగస్టు 02, (ప్రజాజ్యోతి) : జర్నలిస్టుగా కర్నే రవికుమార్ ప్రజలకు ఎంతో సేవ చేశాడని మాజీ ఎమ్మెల్సీ బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కర్నే ప్రభాకర్ అన్నారు. సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో శనివారం జర్నలిస్టు మాజీ ఎమ్మెల్సీ కర్నే ప్రభాకర్ సోదరుడు కర్నే రవికుమార్ 30వ వర్ధంతి జరిగింది. ఇందులో మాజీ ఎమ్మెల్సీ కర్నే ప్రభాకర్ తో పాటు కుటుంబ సభ్యులు, బిఆర్ఎస్ శ్రేణులు, గ్రామస్తులు పాల్గొన్నారు. కర్నే రవికుమార్ సమాధి వద్ద పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కర్నే రవికుమార్ జర్నలిస్టుగా గ్రామాభివృద్ధికి ఎంతో కృషి చేశాడని కొనియాడారు. కార్యక్రమంలో మాజీ సర్పంచులు శికిలమెట్ల శ్రీహరి, అంజమ్మ, నాయకులు కొండా గిరి, రాచకొండ రవి, నీళ్ల లింగస్వామి గౌడ్, శ్రీరాముల నరసింహ, వడ్డేపల్లి రాములు, తెలంగాణ బిక్షం, పాశం కృష్ణ, గుండమల్ల సతీష్, చిలువేరు లారీ బిక్షం, ఉప్పల శ్రీనివాస్, రాసాల వెంకటేష్, రాసాల కిష్టయ్య, దర్శనం నరసింహ, చిలువేరు సైదులు, చిలువేరు ముత్యాలు, కీశెట్టి దశరథ తదితరులు పాల్గొన్నారు.



# కనులవిందుగా అనంత స్వర్ణగిరి పట్టాభి రాముని మాస కళ్యాణం

**నార్కట్ పల్లి, ఆగస్టు 2( ప్రజా జ్యోతి):**

మాంద్ర, కక్కిరేణి, చిన్న తమ్మల గూడెం, శివార్లలో నెలవై ఉన్న అనంత సర్ణగిరి పట్టాభి శ్రీ సీతా రాముల మాస కళ్యాణం ఆలయ వ్యవస్థాప అధ్యక్షులు ఉంద్ర లింగారెడ్డి భాగ్యమ్మకుమారుడు నరేందర్ రెడ్డి మరియు ఆలయ ప్రధాన అర్చకులు బ్రహ్మ శ్రీ ఉత్తరపల్లి మణికంఠ చార్యులు పౌరోహితులు బ్రహ్మ శ్రీఉత్తరపల్లి నరసింహచార్యుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గుఱ్ఱం నర్సింహ్మా, యాట వెంకన్న, యాళ్ల రాంరెడ్డి, మాంద్ర, కక్కిరేణి, చిన్న తుమ్మల గూడెం, తిరుమలగిరి, నెమ్మాని నార్కట్ పల్లిటౌన్ నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# తల్లి పాలే బిడ్డకు అమృతం: అంగన్వాడి టీచర్ గుండగాని శోభ

## గానుగుబండ అంగన్వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు



**తుంగతుర్తి,ఆగస్టు 2,(ప్రజా జ్యోతి):**

తల్లి పాలే బిడ్డకు అమృతం అని గానుగ బండి అంగన్వాడి టీచర్ ఉండడానికి శోభ అన్నారు.తుంగతుర్తి మండల కేంద్రంలోని గానుగుబండ అంగన్వాడీ కేంద్రంలో అంగన్వాడి టీచర్ జి శోభ ఆధ్వర్యంలో శనివారం తల్లిపాల వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏఎన్ఎం నాగలక్ష్మి విచ్చేసి తల్లిపాల వారోత్సవాల గురించి బాలింతలకు, గర్భిణీలకు సలహాలు సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... తల్లిపాలు బిడ్డ ఆరోగ్యానికి అమూల్యమైన వరం అని అన్నారు. అలాగే మొదటి ఆరు నెలలు నిండే వరకు తల్లి పాలే బిడ్డకు సంపూర్ణ ఆహారమన్నారు. తల్లిపాలు బిడ్డ మేధాశక్తికి మెదడును మెరుగుపరచడానికి తోడ్పడతాయన్నారు. అలాగే విరోచనాలు నిమోనియా వంటి వ్యాధులు నుండి తల్లిపాలు రక్షిస్తాయన్నారు. భవిష్యత్తులో రక్త పోటు మధుమేహం, ఉబకాయం వంటి జబ్బులు రాకుండా నిరోధిస్తాయన్నారు. అనంతరం మన ఇంటి చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఇంటి చుట్టుపక్కలో నీరు నిల్వ ఉన్న ప్రదేశాలలో కిరోసిన్ పిచికారి చేయాలన్నారు. దాని వలన దోమలు చనిపోతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్త రమ, బాలింతలు, గర్భిణీలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ప్రోత్సాహంతో బంటువారిగూడెం లోవోల్టేజి సమస్య పరిష్కారం

**నిడమనూరు,ఆగస్టు 02(ప్రజాజ్యోతి):**

గత కొద్దిరోజులుగా బంటువారిగూడెం గ్రామంలో విద్యుత్ లో వోల్టేజి సమస్య తీవ్రంగా ఉంటుందని బంటువారిగూడెం గ్రామస్థులు గ్రామంలో లో వోల్టేజి సమస్య తీవ్రంగా ఉందని విషయం తెలుసుకొని వెంటనే నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డి కి స్పందించి 25కేవి విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ మంజూరు చేయించారు. మంజూరైన 25కేవి విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ శనివారం నిడమనూరు మార్కెట్ చైర్మన్ అంకతిసత్యం చేతుల మీదుగా ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ముంగి శివ మారయ్య, విజయకుమార్ కొండా శ్రీనివాస్ రెడ్డి,ఏఈ శరత్ కుమార్, లైన్ మెన్, శంకర్, కార్యకర్తలు పాల్గొన్నారు .

## ఆర్థిక సహాయం అందజేసి నిరుపేద యువకుడి ప్రాణాలు కాపాడిన ఎమ్మెల్యేకోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి



**చండూరు ఆగస్టు 2 (ప్రజా జ్యోతి)**

నిరుపేద యువకుడి ప్రాణాలు కాపాడి మరో మారు మానవత్వం చాటుకున్న మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డిమునుగోడు నియోజకవర్గం, చండూరు మండలం, తుమ్మలపల్లి గ్రామానికి చెందిన జేరిపోతుల రమేష్ గౌడ్ కి హృదయ స్పందన తక్కువ ఉండటంతో హైదరాబాదులోని ఓవైసీ ఆసుపత్రిలో చేరగా అత్యవసరంగా పేస్ మేకర్ అమర్చాలని డాక్టర్లు సూచించారు ఆర్థిక స్తోమత లేక ఇబ్బంది పడుతున్న రమేష్ ఆరోగ్య పరిస్థితిని రాజ్ గోపాల్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లిన కాంగ్రెస్ నాయకులు.తక్షణమే స్పందించిన ఎమ్మెల్యే రాజ్ గోపాల్ రెడ్డి మెరుగైన వైద్య చికిత్స కోసం రూ.ఒక లక్ష ఆర్థిక సహాయం అందజేసి ఆ నిరుపేద కుటుంబాన్ని నిలబెట్టారు.ఆపదలో సహాయం చేసి ప్రాణం నిలబెట్టడంతో జీవితాంతం రాజ్ గోపాల్ రెడ్డి కి రుణపడి ఉంటామని కుటుంబ సభ్యులు తెలియజేశారు.

# తల్లి పాలే బిడ్డకు అమృతం: అంగన్వాడి టీచర్ మణెమ్మ

## -ముకుందాపురం,ఎర్రబెల్లి అంగన్వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు




**నిడమానూరు,ఆగస్టు02,(ప్రజాజ్యోతి):**

తల్లి పాలే బిడ్డకు అమృతమని అంగన్వాడి టీచర్లు మణెమ్మ ,పసన్న అన్నారు.నిడమనూరు మండలంలోని ముకుందాపురం, ఎర్రబెల్లి అంగన్వాడీ కేంద్రంలో అంగన్వాడి టీచర్లు ఆధ్వర్యంలో ఆగస్టు 01 నుంచి 07 వరకు తల్లిపాల వారోత్సవాలను అంగన్వాడీ సెంటర్లలో ప్రోగ్రాం నిర్వహించినారు .తల్లి యొక్క వ్యక్తిగత శుభ్రతలను , బిడ్డ పుట్టగానే అరగంటలోపు ఇచ్చే పాలను ముర్రిపాలుగా పిలుస్తాము వాటిలో కొలెస్ట్రాల్ ఎక్కువగా ఉంటుంది. వ్యాధి నిరోధక శక్తి ఎక్కువగా ఉంటుంది. బిడ్డకు రోగాల నుంచి కాపాడుతుంది .తల్లికి బిడ్డకు అనుసంధానం ఉండడం కోసం తల్లిపాలన ఇవ్వాలని చెప్పడం జరిగింది.తల్లిపాల వారోత్సవాలలో భాగంగా బాలింతలకు,గర్భిణీలకు సలహాలు సూచనల ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తల్లిపాలు బిడ్డ ఆరోగ్యానికి అమూల్యమైన వరం అని అన్నారు. అలాగే మొదటి ఆరు నెలలు నిండే వరకు తల్లి పాలే బిడ్డకు సంపూర్ణ ఆహారమన్నారు. తల్లిపాలు బిడ్డ మేధాశక్తికి మెదడును మెరుగుపరచడానికి తోడ్పడతాయన్నారు. అలాగే విరోచనాలు నిమోనియా వంటి వ్యాధులు నుండి తల్లిపాలు రక్షిస్తాయన్నారు. భవిష్యత్తులో రక్త పోటు మధుమేహం, ఉబకాయం వంటి జబ్బులు రాకుండా



నిరోధిస్తాయన్నారు. అనంతరం మన ఇంటి చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఇంటి చుట్టుపక్కలో నీరు నిల్వ ఉన్న ప్రదేశాలలో కిరోసిన్ పిచికారి చేయాలన్నారు. దాని వలన దోమలు చనిపోతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్త, బాలింతలు, గర్భిణీలు , తదితరులు,పాల్గొన్నారు.

# పెద్దాపురం మోడల్ స్కూల్లో సీట్ల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

**నాంపల్లి,ఆగస్టు,02(ప్రజాజ్యోతి):**

మండలంలోని పెద్దాపురం ఆదర్శ పాఠశాలలో ఆరు నుంచి తొమ్మిది తరగతులు అదేవిధంగా ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరంలో ఎంఈసి, సిఈసి గ్రూపులలో ఖాళీ సీట్ల భర్తీకి విద్యార్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు శనివారం ప్రిన్సిపల్ జి. భాగ్యలక్ష్మి పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అర్హత, ఆసక్తి గల విద్యార్థులు సోమవారం నాడు పాఠశాలకు విచ్చేసి దరఖాస్తు చేసుకోగలరని తెలిపారు. ఇట్టి అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగపరుచుకోవాలని అన్నారు.

# ప్రతి ఉద్యోగికి పదవి విరమణ తప్పనిసరి

## వగ్గు జనార్ధన్ అందించిన సేవలు ఆదర్శనీయం



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఆగస్టు 02(ప్రజాజ్యోతి)**

:ఎంపీపీఎస్ నామవరం ఎల్ఎఫ్ఎల్ హెచ్ఎం వగ్గు జనార్ధన్ ఉద్యోగ విరమణ అభినందన సభను శుక్రవారం రాత్రి జిల్లా కేంద్రంలోని లక్ష్మీ గార్డెన్స్ లో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఉద్యోగ విరమణ పొందిన వగ్గు జనార్ధన్ రోజా రమణి దంపతులను ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ఉపాధ్యాయులు, బంధువులు ఘనంగా సన్మానించారు.అనంతరం సభకు హాజరైన పలువురు ప్రముఖులు మాట్లాడుతూ విద్యా రంగంలో జనార్ధన్ అందించిన సేవలు ఆదర్శనీయమని అన్నారు.ఎంతో మంది విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దారని కొనియాడారు.ఉపాధ్యాయులుగా తనకంటూ ప్రత్యేక గుర్తింపును పొందారని అన్నారు.ఈ కార్యక్రమంలో పిఆర్టియు టీఎస్ రాష్ట్ర అధ్యక్షులు గుండు లక్ష్మణ్, అసోసియేట్ అధ్యక్షులు శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దామోదర్ రెడ్డి,జిల్లా అధ్యక్షులు జితేందర్ రెడ్డి, మోతె మండల అధ్యక్షులు పూట్కూరి వెంకటరెడ్డి,ప్రధాన కార్యదర్శి మడిపల్లి కిరణ్, ఆ సంఘ నాయకులు,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# మత్తు పదార్థాలు యాంటీ డ్రగ్స్ తదితర అంశాలపై అవగాహన సదస్సు

**నార్కట్ పల్లి, ఆగస్టు2( ప్రజా జ్యోతి ):**

మండల పరిధిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల లో ఏర్పాటు చేసిన ఈనాడు,ఈటీవీ ఆధ్వర్యంలో శనివారం మత్తు పదార్థాలు మరియు యాంటీ డ్రగ్స్ తదితర అంశాలపై అవగాహన సదస్సు ను కళాశాల లో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సై క్రాంతికుమార్ మాట్లాడుతూ.. మత్తు పదార్థాలు సేవించి, వాహనాలు నడిపితే. కఠిన చర్యలు తప్పకుండా తీసుకుంటామని ఆయన అన్నారు. ప్రిన్సిపల్ బాలాజీ, ఇస్మాయిల్, ప్రభాకర్, కృష్ణ, కళాశాల సిబ్బంది సాంబయ్య, వెంకటేశ్వర్లు, పాల్గొన్నారు.



# భక్తిశ్రద్ధలతో కంఠమహేశ్వరుడికి బోనాలు



భూదాన్ పోచంపల్లి, ఆగస్టు 02 (ప్రజాజ్యోతి)

మున్సిపాలిటీలోని ముక్తాపూర్ లో గౌడ సంఘం ఆధ్వర్యంలో శ్రీ కంఠమేశ్వర స్వామి సురమాంబకు మహిళలు భక్తిశ్రద్ధలతో



బోనాలను సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మనుకుంట్ల బాలచంద్రం గౌడ్ మాజీ ఎంపీటీసీ గుండ్ల హరి శంకర్ గౌడ్, గౌడ సంఘం అధ్యక్షులు పుట్టపాక బాలయ్య గౌడ్, చెన్నకేశవ స్వామి దేవాలయ చైర్మన్ గుండ్ల రమేష్ గౌడ్, పిఎసిఎస్ డైరెక్టర్ సిద్ధగోని రాజమల్లేష్ గౌడ్, గౌడ సంఘం ఉపాధ్యక్షులు మునుకుంట్ల బాలరత్నం గౌడ్, కార్యదర్శి గుండ్ల దర్శన్ గౌడ్, సభ్యులు ఇట్టమోని మహేష్ గౌడ్, పుట్టపాక రమేష్ గౌడ్, ఉడుగు బాలయ్య గౌడ్, మణికుంట్ల చంద్రమౌళి గౌడ్, కారింగు శ్రీనివాస్ గౌడ్, పుట్టపాక రాజు గౌడ్, పుట్టపాక అశోక్ గౌడ్, మునుకుంట్ల పాండుగౌడ్, మహిళలు పాల్గొన్నారు.



# సాంకేతిక పరిజ్ఞానమును విద్యార్థులు అందిపుచ్చుకోవాలి

## ఎన్నారై చెరుపల్లి శ్రీనివాస్, అశ్విన్

## శ్రీ సరస్వతి శిశు మందిర్ కు మూడు కంప్యూటర్లు ఆట సామాగ్రి అందజేత



మిర్యాలగూడ,ఆగస్టు02,(ప్రజాజ్యోతి):

ప్రస్తుత పోటీ ప్రపంచంలో రాణించాలాంటే మాతృభాషతోపాటు ఆంగ్ల భాషపై పట్టు సాధించాలని, సాంకేతిక పరిజ్ఞానమును విద్యార్థులు అందించుకోవాలని సామాజిక సేవకులు ఎన్ఆర్ఐ చెరుపల్లి శ్రీనివాస్, చెరుపల్లి అశ్విన్ లు తెలిపారు. శనివారం నల్గొండ జిల్లా మిర్యాలగూడ లోని శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాలకు వారు మూడు కంప్యూటర్లు, పిల్లలకు ఆట సామాగ్రిని శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాల సమితి ప్రధాన కార్యదర్శి యామిని వెంకటేశ్వర్లుకు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి డిజిటలైజేషన్ ప్రపంచంలో రాణించాలంటే ఆంగ్ల భాషలో పట్టు సాధించాలని దానివల్ల ఎంతటి కష్టసాధ్యమైన లక్ష్యాన్ని సైతం సులభంగా అధిరోహించవచ్చని తెలిపారు. ఆంగ్ల భాష నలుగురితోమాట్లాడుతుంటేనే త్వరగా వస్తుందని ఎలాంటి సంకోచం లేకుండా ఇంగ్లీషులో మాట్లాడడం అలవాటుచేసుకోవాలన్నారు. నిరంతరం ఆంగ్ల భాషలో ప్రయాణం చేస్తే కచ్చితంగా ఇంగ్లీషును నేర్చుకోవడం సులభం అన్నారు. ప్రతి విద్యార్థి పై మానసిక ఒత్తిడి లేకుండా స్వేచ్ఛాయుతమైన బోధన విధానంతో వారిలో మార్పు తీసుకురావాలని సూచించారు. అనంతరం వారు పాఠశాల విద్యార్థు లతో మమేకమై ముఖాముఖిగా ఆంగ్లభాష ప్రాముఖ్యతపై అవగాహన కల్పిస్తూ, భవిష్యత్తు లక్ష్యాన్ని ఏ విధంగా చేరుకోవాలో వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ చెన్నూరు రవికుమార్ తోపాటు ఉపాధ్యాయులు రాములు, నాగమణి, స్వాతి, మానస, భవాని, రేణుక, జయశ్రీ, శ్రావణి, నాగలక్ష్మి తదితరులున్నారు.

# ప్రజా జ్యోతి దినపత్రిక ఎఫెక్ట్

## యాదాద్రి జిల్లాలో 9 మంది పంచాయతీ కార్యదర్శులు సస్పెండ్

## ఉత్తర్వులు జారీ చేసిన కలెక్టర్ హనుమంతరావు

చౌటుప్పల్ ఆగస్టు 2 ( ప్రజా జ్యోతి )

ప్రజా జ్యోతి ఎఫెక్ట్ ఫలితంగా యాదాద్రి భువనగిరి జిల్లాలో 9 మంది పంచాయతీ కార్యదర్శులు సస్పెన్షన్‌కు గురయ్యారు. పంచాయతీ కార్యదర్శులును సస్పెండ్ జిల్లా కలెక్టర్ హనుమంత రావు ఉత్తర్వులు జారీ చేశారు. పంచాయతీ కార్యదర్శులు సమయ పాలన పాటించకుండా ముఖ హాజరు నమోదు పక్రియను ప్రక్కదోవ పట్టిస్తున్నారు అంటూ ఆధారాలతో సహా ప్రజా జ్యోతి దిన పత్రిక జూన్ నెలలో వరుస కథనాలు ప్రచురించింది. ఈ కథనాలపై స్పందించిన ఉన్నతాధికారులు రాష్ట్ర వ్యాప్తంగా పంచాయతీ కార్యదర్శులపైన సస్పెన్షన్ వేటు వేశారు. యాదాద్రి జిల్లాలో సస్పెండ్ అయిన వారిలో చౌటుప్పల్, మోత్కూర్, గుండాల, సంస్థన్ నారాయణపురం మండలాల సెక్రెటరీ ఉన్నట్లు సమాచారం.

# ప్రైవేటు ఉపాధ్యాయుడికి కొవ్వొత్తులతో నివాళి



సూర్యాపేట టౌన్,ఆగస్టు 02(ప్రజాజ్యోతి):

సూర్యాపేటలో ని వివిధ పాఠశాలల్లో,కళాశాలల్లో ప్రైవేట్ ఆధ్యాపకుడిగా పనిచేసి గత శుక్రవారం రాత్రి మరణించిన సీనియర్ ఫిజిక్స్ అధ్యాపకులు తిరుమలేష్ మృతికి సంతాప సూచకంగా స్థానిక తెలంగాణ తల్లి విగ్రహం వద్ద తెలంగాణ ప్రైవేట్ ఉపాధ్యాయ సంఘం జిల్లా మరియు పట్టణ కమిటీ ఆధ్వర్యంలో క్రొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించడం జరిగింది.ఇట్టి ర్యాలీలో తెలంగాణ ప్రైవేట్ ఉపాధ్యాయ సంఘం సూర్యాపేట జిల్లా కమిటీ (టి పి యు ఎస్) అధ్యక్షులు పిల్లలమర్రి కలింగం, పట్టణ అధ్యక్షుడు కంచి వెంకన్న, గౌరవ సలహాదారుడు జానయ్య, ప్రధాన కార్యదర్శి బొమ్మకంటి ఉపేందర్, ఉపాధ్యక్షులు రాజశేఖర్, మహేష్ యాదవ్, జిల్లా ట్రెజరర్ బాలకృష్ణ, సహాయ కార్యదర్శి లక్ష్మణ్, కార్యవర్గ సభ్యులు రాపర్తి నాగరాజు, గాజుల లక్ష్మణ్ తెలంగాణ ప్రైవేట్ ఉపాధ్యాయ సంఘం పట్టణ కమిటీ (టి పి యు ఎస్) ఉపాధ్యక్షులు వెంకటేశ్వర్లు, లింగయ్య, ప్రధాన కార్యదర్శి ఇటికల సైదులు, సంయుక్త కార్యదర్శి గురుమూర్తి, కోశాధికారి నాగులు, సహాయ కార్యదర్శి సుధాకర్ రెడ్డి, కార్యవర్గ సభ్యులు మందుల వెంకన్న,జనార్ధన చారి,హాఫీజ్,గోపి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# యూరియాను రైతులకు అందుబాటులో ఉంచాలి

హాలియా,ఆగస్టు2(ప్రజా జ్యోతి)

యూరియా ఎరువులను రైతులకు అందుబాటులో ఉంచాలని ఏడిఏ సరిత తెలిపారు.శనివారం అనుముల మండలంలోని కొత్తపల్లి రైతు వేదికలో హాలియా వ్యవసాయ డివిజన్ పరిధిలోని ఆరు మండలాల ఎరువుల డీలర్లకు డివిజన్ స్థాయి సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా డీలర్లు ఎరువులు, పురుగుమందులు,విత్తనముల వ్యాపారంలో పాటించవలసిన నియమ నిబంధనలను డీలర్లకు తెలియజేశారు.ఈపాస్ పద్ధతిలో మాత్రమే అమ్మకాలను జరపాలని, ఎరువులతో పాటు ఇతర ప్రోడక్ట లను రైతులకు బలవంతంగా ఇవ్వకూడదన్నారు.స్టాక్ ఉండి కూడా లేదని రైతులకు చెప్పకూడదని తెలిపారు.డీలర్ ప్రతి రైతుకు విక్రయించిన ఎరువులకు బిల్లులను ఇవ్వాలని, ఎమ్మార్పీ రేట్లు కంటే ఎక్కువ ధరలకు అమ్మకాలు కూడదన్నారు. నియమ నిబంధనలు పాటించని డీలర్ల పై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఆరు మండలాల వ్యవసాయ అధికారులు,డీలర్లు పాల్గొన్నారు.



# మునుగోడు ప్రజల సాగునీటి కోరిక తీరేనా..!?

## డిండి లిఫ్ట్, దాని పరిధిలో రిజర్వాయర్లు పూర్తయ్యేదెప్పుడు..!

## చర్లగూడెం ప్రాజెక్టు పూర్తి అవుతుందా...!

## రాచకొండ లిఫ్టులతోనేసంస్థాన్ నారాయణపురం చౌటుప్పల్ మండలాలకు సాగునీరు

## రాచకొండ లిఫ్టుల కోసం ఆందోళనలకు సిద్ధమవుతున్న ప్రజలు

**సంస్థాన్ నారాయణపురం, ఆగస్టు 02, (ప్రజాజ్యోతి) :**

దశాబ్దాలుగా కరువు కాటకాల బారిన పడుతున్న మునుగోడు, దేవరకొండ ప్రజలకు ప్రభుత్వం డిండి లిఫ్ట్ ప్రాజెక్టు దాని పరిధిలోని రిజర్వాయర్లను పూర్తి చేసి ప్రజల చిరకాల వాంఛను తీరుస్తుందా అని మునుగోడు ప్రజలలో అనుమానాలు రేకెత్తుతున్నాయి. దశాబ్దాల తరబడి సాగు, తాగు నీటి కోసం మునుగోడు, దేవరకొండ నియోజకవర్గాల ప్రజలు ఎదురుచూస్తూ వస్తున్నారు. ప్రభుత్వాలు, పాలకులు మారుతున్న ప్రాజెక్టుల రూపురేఖలు మారడం లేదని ప్రజలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. గెలిచిన ప్రభుత్వాలు అదిగో ఇదిగో అంటూ కాలం వెలదీస్తున్నారు తప్ప చిత్తశుద్ధితో ప్రాజెక్టులను పూర్తి చేయకపోవడం ఈ ప్రాంత ప్రజల పట్ల ప్రజలు ఆగ్రహంగా వ్యక్తం చేస్తున్నారు.

### చర్లగూడెం ప్రాజెక్టుకు కేసిఆర్ శంకుస్థాపన

డిండి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులో భాగమైన చర్లగూడెం ప్రాజెక్టును పూర్తి చేయడానికి అప్పటి ముఖ్యమంత్రి కెసిఆర్ 3.60 వేల ఎకరాలకు సాగునీరు అందించేందుకు 6200 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో ఐదు ప్రధాన రిజర్వాయర్లు, ఏడు సబ్ రిజర్వాయర్లను మంజూరు చేస్తూ 11 జూన్ 2015 న జీవో 107 ను విడుదల చేశారు. మరుసటి రోజే చర్లగూడెం ప్రాంతంలో స్వయంగా ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశారు. ఈ ప్రాజెక్టుకు శ్రీశైలం బ్యాక్ వాటర్ నుంచి పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు ద్వారా నీటిని తరలించాలని ప్రతిపాదించారు. ఈ ప్రాజెక్టు మూడు జిల్లాల పరిధిలో ఏడు నియోజకవర్గాలు 21 మండలాలలో సుమారు 70 కిలోమీటర్ల దూరం కాలువల ద్వారా నీటిని డిండి రిజర్వాయర్కు తరలించాలని భావించారు. వర్షాకాలంలో రోజుకు అర టీఎంసీ నీటిని శ్రీశైలం బ్యాక్ వాటర్ ద్వారా 60 రోజులపాటు 30 టీఎంసీల కృష్ణ వరద జలాలను తరలించడానికి ప్రతిపాదనలు సిద్ధం చేసుకున్నారు. కానీ పూర్తిస్థాయి డిపిఆర్ ను సిద్ధం చేసి కేంద్ర ప్రభుత్వం ద్వారా అనుమతులను పొందలేకపోయారు. అప్పటినుంచి డిండి లిఫ్ట్ ప్రాజెక్టును ప్రభుత్వం పట్టించుకోలేకపోయింది. డిండి నుంచి చర్లగూడెం వరకు నీటిని తీసుకురావలసిన ప్రధాన కాలువలను మంజూరు చేయలేదు. కానీ ప్రధాన రిజర్వాయర్ల పనులను మాత్రం చేపట్టారు. ఈ క్రమంలో చర్లగూడెం ప్రాజెక్టు 70 శాతం వరకు నిర్మాణ పనులు పూర్తికావచ్చాయి. కానీ డిండి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుకు అనుమతి మోక్షమే లభించలేదు. ఈ ప్రాజెక్టులో భాగంమైన ఇర్విన్ ప్రాజెక్టును ఇంతవరకు చేపట్టకపోవడం గమనార్హం. క్రింది స్థాయి ప్రాజెక్టులు పూర్తయిన పై భాగం నుంచి నీళ్లు వచ్చే కాలువల పనులు రిజర్వాయర్లు, డిస్ట్రిబ్యూటరీలు, సైడ్ కాలువలకు సర్వే చేసి భూ సేకరణను చేపట్టకపోవడం ప్రజల అనుమానాలకు మరింతగా బలం చేకూరుస్తుంది.

### చర్లగూడెం, కిష్టరాంపల్లి ప్రాజెక్టుల కింద 1.50 వేల ఎకరాలకు సాగునీరు

డిండి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులో భాగంగా నిర్మించే రిజర్వాయర్లలో చివరి వరుసలో ఉన్న కిష్టారాంపల్లి, చర్లగూడెం ప్రాజెక్టులు పూర్తి అయితే మునుగోడు నియోజకవర్గం లో 1,50,000 ఎకరాలకు సాగునీరందే అవకాశం ఉన్నది. ప్రాజెక్టులు మంజూరు చేసిన దీనికి అనుబంధంగా నిర్మించాల్సిన డిస్ట్రిబ్యూటరీ కాలువలను మంజూరు చేయలేదు. ప్రధాన ప్రాజెక్టులు నిర్మాణం చేపట్టినా ప్రాజెక్టు పరిధిలో భూములు, ఇండ్లు కోల్పోతున్న ప్రజలకు పూర్తిస్థాయిలో నష్టపరిహారం అందకపోవడం పట్ల ప్రజలు ఆందోళనలు చేస్తున్నారు. అరకొరగా డబ్బులు ఇచ్చి ప్రభుత్వం చేతులు దులుపుకున్నదని ప్రజలు విమర్శిస్తున్నారు. ఆ డబ్బులు కూడా అందరికీ అందకపోవడం, ఇండ్లు నిర్మించకపోవడం, ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పిస్తామని పట్టించుకోకపోవడంతో ప్రాజెక్టు పరిధిలో నష్టపోతున్న ప్రజలు ఆందోళనలు ఆందోళనల బాట పట్టారు.

### ఎదుల్ల రిజర్వాయర్ నుంచి డిండి కి కృష్ణ నీరు



రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే డిండి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుకు పాలమూరు రంగారెడ్డి నుంచి కాకుండా ఏదుల రిజర్వాయర్ నుంచి కృష్ణ నేటి నీ తరలించేందుకు అనుమతించింది. కానీ ప్రధానమైన డిండి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. ప్రస్తుత డిండి ప్రాజెక్టుపై నుంచి నీటిని లిఫ్ట్ చేస్తేనే చర్లగూడెం ప్రాజెక్టు వరకు కృష్ణ నీరు తరలించే అవకాశం ఉంటుంది. దానిపైనే ప్రభుత్వం స్పష్టత ఇవ్వకపోవడంతో ఈ ప్రాజెక్టు ముందుకు వెళుతుందా అని ప్రజలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.

### రాచకొండ లిఫ్టులు మంజూరు చేస్తేనే సంస్థాన్, చౌటుప్పల్ లకు సాగునీరు

మునుగోడు నియోజకవర్గం లోని ఎత్తు ప్రదేశంలో ఉండే సంస్థాన్ నారాయణపురం, చౌటుప్పల్ మండలాలకు పూర్తిస్థాయిలో సాగు నీరు అందాలంటే చర్లగూడెం ప్రాజెక్టు వద్ద ఒకటి, రాచకొండ గుట్టల లో మరో లిఫ్టును ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉన్నది. ఈ రెండు లిఫ్టులకు రాచకొండ లిఫ్టులు అని గతంలో ప్రభుత్వం పేరు పెట్టి సర్వే పనులు చేపట్టింది. కానీ వాటికి డిపిఆర్ ను రూపొందించి లిఫ్ట్ లను మంజూరు చేయలేకపోయారు. ఈ రాచకొండ లిఫ్టులు ఏర్పాటు చేస్తేనే సంస్థాన్ నారాయణపురం చౌటుప్పల్ మండలాలకు సాగునీరు లభించే అవకాశం ఉన్నది. లేదంటే ఈ రెండు మండలాల ప్రజలకు పూర్తిస్థాయిలో సాగునీరు అందే అవకాశమే లేకుండా పోయే ప్రమాదం ఏర్పడింది. మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చర్లగూడెం ప్రాజెక్టుపై ఇంజనీరింగ్ అధికారులతో పలు దఫాలుగా సమీక్షలు నిర్వహిస్తున్నారు. కానీ చర్లగూడెం ప్రాజెక్టు తో పాటు ఈ ప్రాంతానికి రాచకొండ లిఫ్టులను మంజూరు చేసి పనులు చేపట్టాలని రాజకీయ పార్టీలు ప్రజలు రైతులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు. లేదంటే ప్రజలు ఈ లిఫ్ట్ ఇరిగేషన్ ల కోసం ఉద్యమాలు చేసే అవకాశాలు సైతం ఉన్నాయని ప్రచారం జరుగుతున్నది.



# కాలువలకు మరమ్మత్తులు చేయండి.

**-లిఫ్ట్ చైర్మన్ మెదరమెట్ల వెంకటేశ్వరరావు**

**మునగాల ఆగస్టు 02 (ప్రజా జ్యోతి):-**





కొక్కిరేణి లిఫ్ట్ ఇరిగేషన్ ఎల్. 30 31 కాలువల పరిస్థితి చాలా ఇబ్బందికరంగా ఉందని, ఖరీఫ్ సీజన్ కి సాగునీటిని విడుదల చేయగా, లిఫ్టుల ద్వారా వెళ్లే కాలువలు చెత్తాచెదారంతో పేరుకుపోవడంతో చివరి ఆయకట్టుకు నీరు అందలేని పరిస్థితి ఏర్పడిందని దానిని చూడలేక రైతులే శ్రమదానంలో భాగంగా కాలువలలోని చెత్తాచెదారాన్ని తొలగించాల్సిన పరిస్థితి ఏర్పడిందని వెంటనే నీటిపారుదల శాఖ అధికారులు స్పందించి మరమ్మత్తులు చేయాలని కొక్కిరేణి లిఫ్ట్ రైతాంగం, లిఫ్ట్ చైర్మన్ మెదరమెట్ల వెంకటేశ్వరరావు అధికారులను కోరారు.

# తాళం వేసిన ఇండ్లలో చోరీ



**పెన్ పహాడ్ ఆగస్టు 2(ప్రజా జ్యోతి):**

తాళం వేసిన ఇండ్లలో దొంగతనం చేస్తున్న దొంగను పట్టుకున్న పెన్ పహాడ్ ఎస్ ఐ కస్తాల గోపికృష్ణ , సూర్యాపేట రూరల్ సీఐ రాజశేఖర్ తెలిపిన వివరాల ప్రకారం చివ్వెంల మండలం తుల్జారావుపేట గ్రామానికి చెందిన ధరావత్ మణి రామ్ వయస్సు:40 సం.లు అను అతను తేది:28.07.2025 రోజున ఉదయం11.00 గంటలకు లకవాత్ లక్ పతి యొక్క ఇల్లు తాళంవేసి ఉండటం గమనించి అట్టి ఇంటిలోకి మణి రామ్ గోడ దూకి లోపలి వెళ్లి ఇంటి తాళంను గడ్డ పారాతో పగులగొట్టి ఇంటిలో ఉన్న ఒక తులం బంగారం మరియు ఐదువేల రూపాయల నగదు దొంగిలించుకొని దొంగ సోత్తుతో పారిపోయినాడు.లఘుపతి పిర్యాదు మేరకు ఎస్సై కస్తాల గోపి కృష్ణ కేసు విచారణ చేసి విచారణ లో బాగంగా క్లూస్ ఆదరంగా ఈ రోజు నేరస్తుడిని తన ఇంటివద్ద ఉండగా పట్టుబడి చేసి అతని వద్ద నుండి దొంగ సొత్తు ని రికవరీ చేసి సి ఐ రాజశేఖర్ అధ్వర్యంలో నిందుతుడిని రిమాండ్ కు పంపడం జరిగిందని తెలిపినారు.

## జాతీయ కుటుంబ ప్రయోజన పథకం కు దరఖాస్తు చేసుకోవాలి

**పెన్ పహాడ్, ఆగస్టు 02(ప్రజా జ్యోతి):**



జాతీయ కుటుంబ ప్రయోజన పథకం కు దరఖాస్తు చేసుకోవాలని పెన్ పహాడ్ తాసిల్దార్ ధారావత్ లాలు నాయక్ తెలిపినారు.కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన జాతీయ కుటుంబ ప్రయోజన పథకం కు దరఖాస్తు చేసుకోవాలని తెలిపినారు.శనివారం ఒక ప్రకటన లో మాట్లాడుతూ ఎన్ ఎఫ్ బి ఎస్ దరఖాస్తు చేసుకునేందు 18-59 సంవత్సరాల వయసు కలిగి భర్త మరణంచిన స్త్రీలు అర్హులని అన్నారు.ఈ పథకం కింద కేంద్ర ప్రభుత్వం నుంచి ఇరవై వేల రూపాయలు నగదు పొందవచ్చు అని అన్నారు.